భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

18, నవంబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

# News Roundup : న్యూస్ రౌండప్




**భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్ :**

 తెలంగాణ రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి.

 భారీ వర్షాల వల్ల పంట నష్టం జరిగిందనే మనస్తాపంతో ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలానికి చెందిన ఓ యువ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

 స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ నిర్ణయం.. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్.

 రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. మరో రెండు రోజులు గజగజ వణకాల్సి ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

 క్షమించండి.. మా సేవలు శాశ్వతంగా నిలిపివేశాం – ఐబొమ్మ

 భళా సజ్జనార్.. అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చారు: డిప్యూటీ సీఎం పవన్

 ఏపీ లో బీసీ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించిన కూటమి ప్రభుత్వం

 గోషామహల్‌లో కుంగిన 5 అంతస్తుల భవనం

 గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్‌జిల్లా బదిలీలపై ఏపీ ప్రభుత్వం ఉత్వర్వులు..

 హీరో మహేశ్ బాబు కారు PVNR ఎక్స్ప్రెస్ వేపై స్పీడ్ లిమిట్ దాటడంతో పోలీసులు రెండుసార్లు ఫైన్ విధించారు.

 ఢిల్లీ పేలుడు ఘటనలో మరో కీలక నిందితుడు అరెస్ట్.. కారు బాంబు తయారు చేసిన జసీర్ బిలాల్ వానీని అరెస్ట్ చేసిన ఎన్ఐఏ..

 సౌదీ బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది సహా 45 మంది భారతీయులు దుర్మరణం పాలయ్యారు, మృతుల్లో హైదరాబాదీలు కూడా ఉన్నారు.

 సౌదీలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన (భారతీయుల) కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందించాలని కేబినెట్ నిర్ణయించింది.

 మహారాష్ట్రలోని వాసాయిలో దారుణ ఘటన జరిగింది. టీచర్ ఇచ్చిన పనిష్మెంట్ కారణంగా.. ఓ 13 ఏళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయింది.

 బెంగళూరుకు చెందిన మహిళ నుంచి సైబర్ మోసగాళ్లు రూ.31.83 కోట్లు దోచుకున్నారు.

 అమ్మకపుదారులకు ఊరట కల్పిస్తూ, రూ. 1,000 లోపు ఉత్పత్తులకు జీరో కమిషన్ ప్రకటించడానికి ఫ్లిప్‌కార్ట్ సిద్ధమవుతోంది.
 బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా కోర్టు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది.
 షేక్ హసీనా కేసులో తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్ అంతటా మరోసారి హింస చెలరేగడంతో హై అలర్ట్ ప్రకటించారు.
 రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించడానికి సిద్ధంగా ఉన్నానని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
 వెరిజోన్ టెలికాం కంపెనీ 15 వేల మంది ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమవుతోంది.

© 2025 Bharath Samachar